www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 155 | మంగళవారం | 01, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తీవ్ర నష్టం

- తీరప్రాంత జీవజాలానికి ముప్పు
- ప్రధానికి రాసిన లేఖను విడుదల చేసి రాహుల్



న్యూఢిల్లీ,మార్చి 31(వార్త వేదిక సూర్య): కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవులలో ఆఫ్‌షోర్ మైనింగ్‌కు టెండర్లను రద్దు చేయాలని కోరుతూ లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ప్రధాని మోడీకి ఇటీవల లేఖ రాశారు. మార్చి 25న రాసిన లేఖ రాహుల్ వాట్సాప్ ద్వారా షేర్ చేశారు. ఆఫ్‌షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుంది. జీవరాశికి జరిగే నష్టాన్ని అంచనా వేయకుండానే మైనింగ్‌కు ప్రైవేటు టెండర్లను ఆహ్వానించడం పట్ల తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు రాహుల్ లేఖలో పేర్కొన్నారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌కు స్థానికుల అభిప్రాయం, పర్యావరణ అధ్యయనాలు నిర్వహించ కుండా అనుమతించడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని మోడికి రాసిన లేఖలో రాహుల్ పేర్కొన్నారు. ??ఆఫ్‌షోర్ ఏరియాస్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) సవరణ చట్టం 2023 తీవ్ర అభ్యంతరాలను ఎదుర్కొందని రాహుల్ తెలిపారు. కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవులలో గనుల మంత్రిత్వశాఖ 13 ఆఫ్‌షోర్ బ్లాక్‌లకు లైసెన్స్ మంజూరు చేసినప్పుడు ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మత్స్యకారులు నిరసన చేశారు. అలాగే ఆఫ్‌షోర్ మైనింగ్ వల్ల ముఖ్యంగా కొల్లంలో వినాశకరమైన ప్రభావం చూపుతుందని కేరళ విశ్వవిద్యాలయం లోని అక్వాటిక్ బయాలజీ మరియు ఫిషరీస్ విభాగానికి చెందిన మెరైన్ మానిటరింగ్ ల్యాబ్ (ఎంఎంఎల్) నిర్వహిస్తున్న సర్వేలో వెల్లడైందని రాహుల్ పేర్కొన్నారు. కేరళలో 11 లక్షల మందికిపైగా ప్రజలు చేపల వేటపై ఆధారపడుతున్నారు. ఈ మైనింగ్ వల్ల వారి జీవితాలపై తీవ్ర ప్రభావం పడుతుంది.

## ప్రధాని ప్రైవేట్ సెక్రటరీగా నిధి తివారీ

- విదేశాంగ విధానంలో పట్టున్న అధికారి



న్యూఢిల్లీ,మార్చి31(వార్త వేదిక సూర్య): విదేశాంగ విధానంలో మంచి పట్టు ఉన్న ఇండియన్ ఫారెన్ సర్వీస్ అధికారినిధి తివారీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రైవేట్ సెక్రటరీగా నియమితులయ్యారు. వివిధ హోదాల్లో పనిచేసిన ఆమె అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ఆమెను ప్రధాని ప్రైవేట్ సెక్రటరీగా ఎంపిక చేశారు. పీఎంవోలో చేరడానికి ముందు నిధి తివారీ విదేశాంగ మంత్రిత్వ శాఖలో పని చేశారు. ఆమె నిరాయుధీకరణ, అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల విభాగంలో బాధ్యతలు నిర్వర్తించారు. అంతర్జాతీయ సంబంధాల మెరుగుదలలో ఆమెకు ఉన్న నైపుణ్యమే పీఎంవోలో కీలకపాత్ర పోషించే స్థాయికి తీసుకొచ్చింది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్‌కు ఫారెన్ అండ్ సెక్యూరిటీ-కి చెందిన అంశాలను నేరుగా ఆయనకు నివేదించడంలో కీలకపాత్ర వహించారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్ అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆమె నియామకాన్ని ఆమోదించింది. డీవోపీటి ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. వారణాసిలోని మెహముర్‌గంజ్‌కు చెందిన నిధి తివారీ.. సివిల్ సర్వీసెస్ పరీక్షలో 96వ ర్యాంక్ సాధించారు. 2014 బ్యాచ్‌కు చెందిన ఈమె గతంలో వారణాసిలోవాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా కూడా పని చేశారు.

ం 2023 జనవరి 6 నుంచి ప్రధానమంత్రి కార్యాలయంలో డిప్యూటీ సెక్రటరీగా పనిచేస్తున్నారు. తొలుత 2022లో ఆమె అండర్ సెక్రటరీగా చేరారు. ప్రస్తుతం డిప్యూటీ సెక్రటరీగా వ్యవహరిస్తున్న నిధి.. కొత్త బాధ్యతలను త్వరలో చేపట్టనున్నారు. అందుకు సంబంధించిన ఆదేశాలు త్వరలో వెల్లడించనున్నామని డీవోపీటీ ఒక ప్రకటనలో పేర్కొంది.



# హెచ్‌సియూ భూముల అమ్మకం దుర్మార్గం

- విద్యార్థుల పోరాటం అభినందనీయం
- కోర్టు తీర్పు రాగానే అమ్మకానికి సిద్ధం
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

హైదరాబాద్,మార్చి31(వార్త వేదిక సూర్య): హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పు పట్టారు. తున్నారని ప్రభుత్వాన్ని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయని అన్నారు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చూస్తున్నారని విమర్శించారు. ఫ్యూచర్ సిటీలో 50వేల ఎకరాలు సిద్ధం చేస్తూ.. ఈ 400 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు. హైకోర్టులో పిటిషన్ విచారణకు రాకముందే భూములు చదును చేస్తున్నారని, హెచ్‌సీయూ భూములపై రాహుల్‌గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అన్ని రకాలుగా అండగా నిలుస్తామన్నారు. ఈ వ్యవహారంపై హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు స్పందించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగరం, విశ్వవిద్యాలయ భవిష్యత్ కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పడుతున్న ఆరాటం చాలా గొప్పదని కెటిఆర్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటు పడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన అణచివేతకు పాల్పడుతుందని కేటీఆర్ మండిపడ్డారు. యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు కేటీఆర్ తెలంగాణ భవన్‌లో కలిశారు. వారి పోరాటానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంఅ ఆయన మాట్లాడుతూ.. 'తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ-దేశానికి తలమానికంగా ఉన్న

మిగతా 2లో..

## ఆ భూములతో సెంట్రల్ వర్సిటీకి సంబంధం లేదు

- మంత్రి పొన్నం ప్రభాకర్ సమర్థన



హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): సెంట్రల్ యూనివర్సిటీ భూములపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. హెచ్‌సియూకి పక్కనే ఆనుకుని ఉన్న ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రైవేట్ సంస్థలకు 21 ఏళ్ల క్రితం కేటాయించిన భూమిని న్యాయ పోరాటం చేసి తిరిగి తెలంగాణ ప్రభుత్వం దక్కించుకుందని తెలిపారు. భూముల వేలం, అక్కడ చేపట్టబోయే అభివృద్ధి పనులతో యూనివర్సిటీకి ఎలాంటి నష్టం వాటిల్లదన్నారు.



## హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

- గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం
- సీఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్,మార్చి31(వార్త వేదిక సూర్య): ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ- డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు

మిగతా 2లో..




## హెచ్‌సిఎ, సన్‌రైజర్స్ వివాదం

### విజిలెన్స్ విచారణకు ఆదేశించిన సిఎం రేవంత్

హైదరాబాద్,మార్చి31(వార్త వేదిక సూర్య): హైదరాబాద్ క్రికెట్ సంఘం, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరుగుతున్న వివాదం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాంప్లిమెంటరీ పాస్‌లు కోసం హెచ్‌సీఏ ఉన్నతాధికారులు ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంచైజీని బెదిరిస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఈ కారణంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ హోమ్ గ్రౌండ్ ఉప్పల్ స్టేడియాన్ని వదిలిపెట్టే అవకాశం ఉందని కొన్ని వార్తలు చక్కర్లు కొట్టాయి. ఇకపోతే ఈ విషయంపై తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని వేధింపులకు గురిచేసి పాసులు అడిగిన విషయంపై సీఎంఓ కార్యాలయం అధికారులు వివరాలు సేకరించారు. ఈ నేపథ్యంలో ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల విషయంలో ఐఈఆ బెదిరించిందో లేదో అనే అంశంపై విజిలెన్స్ ఎంక్వయిరీకి ఆదేశించారు. ఈ అంశాన్ని విచారణ జరపాల్సిందిగా విజిలెన్స్ డిజి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి ఆదేశాలు జారీ చేసారు. అయితే, ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల కోసం ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని

మిగతా 2లో..

## ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

- కాకినాడ పోర్టు వద్ద జెండా ఊపిన ఉత్తమ్

కాకినాడ,మార్చి31(వార్త వేదిక సూర్య): కాకినాడ పోర్టు నుంచి ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ రాష్ట్రానికి చెందిన బియ్యంవెళ్లాయి. ఫిలిప్పీన్స్‌కు 8 లక్షల టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందం కుదిరింది.. ఈ ఒప్పందంలో భాగంగా తొలి విడతలో 12,500 టన్నుల బియ్యం పంపించారు.. లోడింగ్ ప్రక్రియ పూర్తి చేసుకుని ఫిలిప్పీన్స్‌కు వెళ్తున్న షిప్‌ను తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫిలిప్పీన్స్ కి 8 లక్షల టన్నులు బియ్యం ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నాం.. అందులో భాగంగా తొలివిడతగా 12500 టన్నుల బియ్యం పంపిస్తున్నాం అని వెల్లడించారు.. ఇతర దేశాలతో కూడా సంప్రదింపులు జరుగుతున్నాయి.

మిగతా 2లో..



## 2న ఢిల్లీలో బిసి సంఘాల ధర్నా

- 42శాతం రిజర్వేషన్ల ఆమోదానికి డిమాండ్
- ధర్నాలో పాల్గొననున్న రాహుల్ గాంధీ
- ధర్నా కోసం ఢిల్లీ వెళ్లనున్న రేవంత్ రెడ్డి, భట్టి

హైదరాబాద్,మార్చి31(వార్త వేదిక సూర్య): తెలంగాణలో బీసీల రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ శాసన సభ ఆమోదించిన బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని ఏప్రిల్ 2న ఢిల్లీలో బీసీ సంక్షేమ సంఘాలు మహాధర్నాకు పిలుపునిచ్చాయి. ఈ మహాధర్నాలో ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ నేతలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఇతర మంత్రులు, బీసీ ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బిర్ల ఐలయ్య, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, వాకిటి శ్రీహరి, ఈర్లపల్లి శంకరయ్యలు పాల్గొని సంఘీభావం తెలియజేయనున్నారు. అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రతిపక్ష పార్టీల ఎంపీలు కూడా ఇందులో పాల్గొననున్నారు.తెలంగాణ శాసనసభలో ఇటీవల బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని ఏప్రిల్ 2,3 తేదీల్లో కేంద్ర



ప్రభుత్వ పెద్దలను, వివిధ పార్టీల నాయకులను కలిసి తెలంగాణ చేసిన కుల సర్వే వివరాలను వివరిస్తారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చేసిన చట్టానికి మద్దతు ఇవ్వాలని కోరనున్నారు. ఏప్రిల్ 2,3 తేదీల్లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సహకారంతో వివిధ పార్టీ నేతలను కలిసి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు కోరనున్నట్లు- తెలంగాణ కాంగ్రెస్ బృందం ప్రకటించింది.




## రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

- 5 నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన
- అధికారులతో వీడియో భట్టి వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్,మార్చి31(వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన

మిగతా 2లో..

## స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలవాల్సిందే

- స్థానిక సంస్థల బలోపేతం బిజెపికే సాధ్యం
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

హైదరాబాద్,మార్చి31(వార్త వేదిక సూర్య): కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేసినా తెలంగాణలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను గెలుచుకున్నామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రచారం చేసినప్పటికీ, ఓటర్లు బీజేపీకి మద్దతు తెలిపారని ఆయన వ్యాఖ్యానించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన

మిగతా 2లో..





## భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా..?

- హెచ్‌సీయూలో స్టూడెంట్స్ లాఠీచార్జ్ దారుణం
- పోలీసుల చర్యలతో భయానక వాతావరణం
- విద్యార్థులంటే ప్రభుత్వానికి మానవత్వం లేదా
- బీజేపీ కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆగ్రహం

హైదరాబాద్, మార్చి31(వార్త వేదిక సూర్య): భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలించాల్సిన గత్యంతరం ఏంవచ్చిందని, హెచ్‌సీయూలో స్టూడెంట్స్‌పై లాఠీచార్జ్ చేయడం దారుణమని బీజేపీ కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. సోమవారం మీడియాతో కేంద్రమంత్రి మాట్లాడుతూ.. హెచ్‌సీయూ భూములకు సంబంధించి

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## ప్రభుత్వ ఆసుపత్రిలో ఉగాది పచ్చడి పంపిణీ

నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):
ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సేవా భారతి & వికాస తరంగిణి ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలోనీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, వారి బంధువులకు, అలాగే వైద్య సిబ్బంది, నర్సులు, ఇతర ఉద్యోగులకు ఉగాది ప్రత్యేక పచ్చడిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నల్గొండ టూ టౌన్ ఎస్సై సైదులు మాట్లాడుతూ, "ఉగాది పచ్చడి జీవితం లో అనేక రుచుల లాగానే, మన జీవితంలో కూడా ఎన్నో అనుభవాలు ఉంటాయి అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆనందాన్ని పంచే అవకాశంగా మారాలి అని అన్నారు.
ఈ కార్యక్రమంలో నన్నూరి రామ్ రెడ్డి, ఆరోగ్య వికాస్ జిల్లా కార్యదర్శి ఎర్రమాద సుజాత రెడ్డి సేవా భారతి జిల్లా కోఆర్డినేటర్ భీమనపల్లి శ్రీకాంత్, వికాస తరంగిణి సభ్యులు ఈశ్వర్ రెడ్డి, ఎలిజాల నరసింహ ఆసుపత్రి అధికారులు, వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఉగాది పచ్చడి పంపిణీకి సహాయంగా ముందుకు వచ్చిన దాతలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓఆర్ఆర్‌పై టోల్‌చార్జీలు పెంచడం చాలా అన్యాయం

నల్లగొండ టౌన్, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):



ఒక దిక్కు జాతీయ రహదారులపై టోల్ ఫీజులు తగ్గిస్తుంటే, ఓ ఆర్ ఆర్ పై టోల్ చార్జీలు పెంచడం చాలా అన్యాయం తెలంగాణ రాష్ట్ర ఇసుక లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ.. దేశంలో రవాణా రంగం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాల వల్ల గూడ్స్ వాహనాల రవాణా రంగం రోజురోజుకు నిర్వీర్యమైపోయే ఇప్పటికి తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం లేక బిజినెస్ లేక చిన్న చిన్న వ్యాపారస్తులు వ్యాపారం లేక ఇబ్బందులు పడుతున్నారు మరి హైదరాబాద్ ఓఆర్ఆర్ పై భారీ వాహనాలకు కిలోమీటర్ 70 పైసలు పెంచుతామనడం చాలా అన్యాయం దేశంలో రవాణా రంగాన్ని బలోపేతం చేయనికి కాలం తీరిన టోల్ గేట్లను ఎత్తివేసి టోల్ ఫీజులు రేట్లు పెంచకుంట చర్యలు చేపట్టాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగానికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకొని కృషి చేస్తేనే దేశం బాగుపడుతుంది అన్నారు.

## భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)
మీడియాలో వచ్చిన దృశ్యాలు చూసి తెలంగాణ సమాజంలో బాధపడని వ్యక్తి లేడన్నారు. విద్యార్థులను మానవత్వం లేకుండా లాక్కెళ్లడం దారుణమన్నారు. హెచ్‌సీయూలో ఒక భయానక వాతావరణాన్ని సృష్టించారన్నారు. అమ్మాయిలను ఈడ్చుకెళ్తున్న వీడియోలు చూస్తే బాధేస్తోందన్నారు. ఆ వీడియోలను చూసి ప్రతీఒక్కరూ చలించిపోయారన్నారు. యూనివర్సిటీలోని 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా అంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూములకు అమ్మకపోతే తెలంగాణ రాష్ట్రాన్ని పాలించే స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదని విమర్శించారు. ఈనెల గడవాలంటే హెచ్‌సీయూ భూములను అమ్మాలనే ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. రాబోయే తరాలకు గజం జాగ కూడా ఉంచే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని భూములును అమ్మేస్తారని వ్యాఖ్యలు చేశారు. భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలించడం ఏంటి.. కేఏపాల్‌కు రాష్ట్రం ఇచ్చినా భూములమ్మి పాలిస్తారని అన్నారు. భూములమ్మి రాష్ట్రాన్ని పాలించే ప్రభుత్వం ప్రజలకు అవసరం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఈ రాష్ట్రానికి తలమానికమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హెచ్‌సీయూ భూములు అమ్మి అప్పులు కట్టాలని నీచమైన ఆలోచన రేవంత్ ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. స్మశాన వాటికలకు, పార్కులకు జాగా లేకుండా పోతున్న రోజులివని.. కానీ రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి దుర్మార్గ నిర్ణయాలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. తిరోగమన నిర్ణయాలే తప్ప పురోగతి చర్యలు ఒక్కటి లేవన్నారు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏబీవీపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడమే కాకుండా పోలీస్‌స్టేషన్‌లో వారిని చితకబాదారన్నారు. బీఆర్ఎస్ పార్టీ కంటే కాంగ్రెస్ పార్టీ అరాచకం అధికమన్నారు. వెంటనే హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్‌సీయూ భూములను అమ్ముతుంటే విద్యా కమిషన్ చైర్మన్‌లు, మెంబర్‌లు ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. వీరంతా కూడా హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నట్లే అని అన్నారు. భూములను ఎలా అమ్ముకుంటారని ప్రశ్నిస్తే ఇంతకు తెగిస్తారా అంటూ మండిపడ్డారు. దొంగల్లా రాత్రి పూట జేసీబీలతో చదును చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అధికారంతో హెచ్‌సీయూకు వెళ్తున్నారని ప్రశ్నించారు. యూనివర్సిటీ భూములను అమ్మొద్దంటే విద్యార్థులను అడ్డుకుని అరెస్ట్ చేయడం దారుణమన్నారు. విద్యార్థుల ఆందోళనలకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. వెంటనే ప్రభుత్వం భూముల వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని.. లేదంటే ప్రత్యక్ష చర్య లతో రంగంలోకి దిగుతామని రాష్ట్ర ప్రభుత్వానికి ఈటల రాజేందర్ హెచ్చరిక జారీ చేశారు.ం

## స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలవాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)
బీజేపీ ఆఫీస్ బేరర్స్ మీటింగ్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ సహా ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థలు బలపడాలంటే బీజేపీ గెలవాలనే నినాదంతో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుందని తెలిపారు కిషన్ రెడ్డి. కేంద్రం ఇచ్చే నిధులు తప్ప గ్రామ పంచాయితీలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఏమాత్రం చేయలేకపోయాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి నెరవేర్చలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులెత్తేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ రాకుండా ఈ రెండు పార్టీలపై పోరాటం చేయాలని ఆయన బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీజేపీ బలపడాలని, రాష్ట్ర సమస్యలపై పోరాడాలని, అధికారంలోకి రావాలని ప్రజలు చూస్తున్నారు అని కిషన్ రెడ్డి అన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)
ఆదేశించారు. సోమవారం ప్రజాభవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశంచేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుందని డిప్యూటీ- సీఎం తెలియజేశారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదని ఆయన అన్నారు.





# ఘనంగా రంజాన్ వేడుకలు

### రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):
జగిత్యాల పట్టణ కేంద్రంలో మంచినీళ్ల బాబి ఈద్గా వద్ద ముస్లిం మైనార్టీ సోదరులు ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించారు డాక్టర్ సంజయ్ కుమార్ ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి వారిని ఆ లింగం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు.
రంజాన్ ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం, ఆడు వాల జ్యోతి లక్ష్మణ్,గోలి శ్రీనివాస్, కృదసు నాగయ్యా,బాలే శంకర్,పంబాల రాంకుమార్,దుమాల రాజ్ కుమార్,శరత్ రావు,మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక

### - టీపీసీసీ రాష్ట్ర నాయకులు మహ్మద్ రజాక్

నారాయణపురం, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):
సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో ఈదుల్ ఫితర్ రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లీం సోదరులు స్థానిక ఈద్గాలో రంజాన్ వేడుకలను సామూహిక ప్రార్థనలు చేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకలకు టీపీసీసీ రాష్ట్ర నాయకులు మహ్మద్ రజాక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రేమ, దయ, సహనం, సంతోషాల కలయికే రంజాన్ మాసం అని మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం అన్నారు.అల్లా మీకు శాంతి,శ్రేయస్సును ప్రసాదించాలనీ ఈ



రంజాన్ పండుగా అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, అంతా సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ సోదరులందరికి ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలియచేశారు.
ఈ కార్యక్రమంలో తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్, ఈద్గా కమిటీ చైర్మన్ మహ్మద్ ఖాలెక్,మజీద్ కమిటీ సదర్ మహ్మద్ మునీర్,నాయబ్ సదర్ మహ్మద్ ఎజాస్,మైనార్టీ నాయకులు చాంద్ సాబ్,మహ్మద్ ఉస్మాన్,మహ్మద్ జానీ,కరీం సాబ్,ఖాసీం సాబ్, భువనగిరి ఫేరోజ్ భాయ్, నజీర్ అహ్మద్, సలీం,రహీమ్, మదార్, గాలిబ్, జిలానీ, అఖిల్ అబ్బు,ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

# జలము సహజ సంపద పవిత్రమైనది

### నీటిని వృధా చేయడం, కలుషితం చేయడం శ్రేయస్కరం కాదు

హైదరాబాద్, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):
స్వీయ నియంత్రణతో జల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని తెలియజేస్తూ హస్తినాపురం అగ్రికల్చర్ కాలనీ వాసులకు అందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జలమండలి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని జల సంరక్షణ కోసం బ్యానర్ ప్రదర్శన అవగాహన కార్యక్రమాన్ని డివిజన్ 10 పరిధిలోని అగ్రికల్చర్ కాలనీలోని శ్రీ రామాలయంలో నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకుడు గుంతల నిర్మాణం వాటి నిర్వహణ పద్ధతుల గురించి వివరిస్తూ ప్రతి ఇంటిలో




అపార్ట్ మెంట్‌లలో నీటి సామర్థ్యాన్ని బట్టి ఇంకుడు గుంతలను నిర్మించుకొని వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలు పెరిగేలా కృషి చేయాలన్నారు. అదేవిధంగా నీటి వృధాను అరికట్టాలని తెలియజేస్తూ కాలనీ వాసులు ప్రముఖులతో పాటు సేవ్ ఎర్త్




ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ వివరించడం జరిగింది.
అదేవిధంగా జల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న అగ్రికల్చర్ కాలనీ వాసులకు అభినందనలు ధన్యవాదాలు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సుబ్బారావు, జితేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, లక్ష్మ, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, అభిలాష్ రెడ్డి, ఆలయ పూజారి సతీష్ శర్మ, రామచంద్ర వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు అందిస్తుంది. హైదరాబాద్‌లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ఎలాన్ చేస్తోంది. హైదరాబాద్ లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.
తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని కంపెని సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకా రాలతో హైదరాబాద్ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నా మన్నారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్-టె-క్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

## హెచ్‌సిఎ, సన్‌రైజర్స్ వివాదం

(మొదటి పేజీ తరువాయి)
సీఎం రేవంత్ హెచ్చరికలు చేసారు. ఐపీఎల్ టికెట్లు, పాస్‌ల కోసం హెచ్‌సీఏ వేధిస్తోందని ఎస్ఆర్‌హెచ్ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఉచిత టికెట్ల కోసం హెచ్‌సీఏ నుంచి ఎదురవుతున్న బెదిరింపుల నేపథ్యంలో తీవ్ర ఆందోళన చెందినట్లు హెచ్‌సీఏ కోశాధికారికి సన్‌రైజర్స్ ప్రతినిధి రాసిన లేఖ వెలుగులోకి వచ్చింది.ఒప్పందం ప్రకారం హెచ్‌సీఏకు 10శాతం కాంప్లిమెంటరీ టికెట్లు- కేటాయిస్తున్నామని, 50 సీట్ల సామర్థం ఉన్న ఎఫ్ 12ఏ కార్పొరేట్ బాక్స్ టికెట్లు- కూడా అందులో భాగమేనని ఆయన లేఖలో పేర్కొన్నారు. కానీ, ఈ ఏడాది దాని సామర్థం 30 మాత్రమే అని పేర్కొంటూ... అదనంగా మరో 20 టికెట్లు- కేటాయించాలని అడిగారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే గత మ్యాచ్ సందర్భంగా ఎఫ్-3 బాక్సుకు తాళాలు వేశారని తెలిపారు. ఈ వ్యవహారం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి వెళ్లడంతో హెచ్‌సీఏ తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌సీఏపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. ఐపీఎల్ 2025 సీజన్‌కు సంబంధించి హెచ్‌సీఏకు ఒప్పందం ప్రకారం 10శాతం ఉచిత టిక్కెట్లు ఇవ్వాల్సి ఉంటుంది. అందులో భాగంగా 50 టిక్కెట్ల సామర్థం ఉన్న కార్పొరేట్ బాక్స్‌ను హెచ్‌సీఏకు కేటాయించారు. కానీ ఈ ఏడాది, ఆ బాక్స్ సామర్థం 30కి తగ్గిందని చెప్పి, అదనంగా మరో 20 టిక్కెట్లు ఇవ్వాలని హెచ్‌సీఏ డిమాండ్ చేసింది. దీనిపై చర్చిద్దాం అని ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు సూచించగా.. ఒక మ్యాచ్ సందర్భంగా హెచ్‌సీఏ అధికారులు వారి కార్పొరేట్ బాక్స్‌కు తాళం వేశారు. చివరకు 20 టిక్కెట్లు ఇస్తేనే తాళం తీస్తామని హెచ్‌సీఏ ఒత్తిడి తెచ్చిందని ఆరోపణలు వచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఎస్ఆర్‌హెచ్ జనరల్ మేనేజర్ శ్రీనాథ్ హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాస్ రావుకు లేఖ రాసినట్లు తెలుస్తోంది. ఈ లేఖలో గత రెండు సంవత్సరాలుగా హెచ్‌సీఏ పాసులు ఇచ్చినా సరే.. అదనంగా మరికొన్నిపాసులు ఇవ్వాలని వేధిస్తోందని ఆరోపించారు. ఉప్పల్ స్టేడియంలో ఆడడం ఇష్టం లేకుండా హెచ్‌సీఏ ప్రవర్తిస్తున్నట్లు అనిపిస్తోందని.. ఈ విషయాన్ని బీసీసీఐ, తెలంగాణ ప్రభుత్వం, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌తో చర్చించి మరొక హోమ్ గ్రౌండ్ కోసం ఆలోచించాల్సి రావొచ్చని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై హెచ్‌సీఏ వెంటనే స్పందించింది. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం అధికారిక ఇమెయిల్ ద్వారా తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని పేర్కొంది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అసత్యమని, కొందరు గుర్తుతెలియని వ్యక్తులు హెచ్‌సీఏ ప్రతిష్ట దెబ్బతీసేందుకు ఈ రకమైన ప్రచారం చేస్తున్నారని హెచ్‌సీఏ అధ్యక్ష కార్యాలయం తెలిపింది. సోషల్ మీడియా, పలు వెబ్‌సైట్లలో ప్రచారమ వుతున్న వార్తల్లో వాస్తవం లేదని అధికారులు అంటున్నారు. ఒకవేళ నిజంగానే ఈమొయిల్స్ వచ్చుంటే.. ఆ సమాచారం హెచ్‌సీఏ లేదా ఎస్ఆర్‌హెచ్ అధికారిక ఈమొయిల్స్ నుంచి కాకుండా గుర్తు తెలియని ఈమొయిల్స్ నుంచి లీక్ చేయడం వెనుకున్న కుట్ర ఏంటి?. హెచ్‌సీఏ-ఎస్ఆర్‌హెచ్ ప్రతిష్టను తీసేందుకు కొందరు పనిగట్టు-కొని చేస్తున్న దుష్ప్రచారమని అన్నారు. ఈ -మొయిల్స్ నకిలీవా, నిజమైనవా? తెలుసుకోవడానికి ఎస్ఆర్‌హెచ్ నుంచి కూడా మీడియా స్పష్టమైన వివరణ తీసుకోవాలని హెచ్‌సీఏ అధ్యక్ష కార్యాలయం పేర్కొంది.

## ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

(మొదటి పేజీ తరువాయి)
తెలంగాణలో 280 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి జరుగుతోందన్నారు.. మా రాష్ట్ర రేషన్ అవసరాలు తీరిన తర్వాత మిగిలిన వాటిని ఎగుమతి చేస్తున్నామని పేర్కొన్నారు.. గత ప్రభుత్వాలు ఇటు-వంటిప్రయత్నాలు చేయలేదు.. స్వయంగా నేను వెళ్లి రైస్ ఎగుమతులు పై చర్చిస్తానని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

# హెచ్‌సియూ భూముల అమ్మకం దుర్మార్గం

(మొదటి పేజీ తరువాయి)
విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది . హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పది' అన్నారు.ఈ మధ్య కొత్తతరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం. కానీ, ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నాం. ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను విద్యార్థుల తరఫున పార్టీ తరఫున అడుగుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ- విద్యార్థులపైన, యూనివర్సిటీ- భూములపైన రాజకీయం చేస్తున్నది? వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది? ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలని డిమాండ్ చేశారు. గచ్చిబౌలి నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగింది. ఒక కాంక్రీట్ జంగల్‌గా మారింది. భారత దేశంలోని ఏ నగరంలో అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి. పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ-, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. పశ్చిమ హైదరాబాద్‌లో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది' అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.
సెంట్రల్ యూని వర్సిటీ- చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటు-ంది. ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారని విద్యార్థులు అడుగుతున్నారు. ఈ 400 ఎకరాలను అమ్మేముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి అని అడుగుతున్నారు. 2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది.


www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు


**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



ఎల్ బి నగర్, మార్చి31 (వార్తా వేదిక సూర్య): పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హయత్ బక్షి మజీద్ వద్ద ముస్లిం సోదరులు నిర్వహించిన సామూహిక ప్రార్థనలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైభవంగా శ్రీ పద్మావతి సహిత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం..

పెద్ద శంకరంపేట్, మార్చి 31 (వార్తా వేదిక సూర్య): పెద్ద శంకరంపేట మండలం బుజరంపల్లి గ్రామంలో ఉగాది ఉత్సవాలలో భాగంగా సోమవారం శ్రీ పద్మావతి సహిత లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణం కన్నుల పండుగ జరిగింది.. కళ్యాణం సందర్భంగా స్వామివారికి పేద పండితుల మంత్రోచ్చరణల మధ్య సుప్రభాత సేవ అభిషేకం అలం కరణ విశేష పూజ నిర్వహించారు. స్వామివారి కల్యాణానంతరం గ్రామ పురవీధుల గుండా ఉత్సవమూర్తులను పల్లకి సేవ నిర్వహించి భజన కీర్తనలు పాడారు.. స్వామివారి కళ్యాణాన్ని తిలకించడానికి చుట్టుపక్క గ్రామాల ప్రజలతోపాటు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు..ఆలయ అర్చకులు గురురాజ్ .. నాగరాజు పతులు ఆలయ కమిటీ అధ్యక్షుడు జగన్నాథ్ రావు.. కోశాధికారి కాశీనాథ్ గౌడ్.. ర్యకంచెర్ల విఠల్ తుకారాం..నారాయణ .. జైపాల్ గౌడ్ .. గొల్ల సాయిలు.. తదితరులు పాల్గొన్నారు..



## పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ ఛానల్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా బడ్డే రాఘవేందర్

ఎల్ బి నగర్,మార్చి 31 (వార్తా వేదిక సూర్య): పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ ఛానల్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఎల్బీనగర్ కు చెందిన బడ్డే రాఘవేందర్ (VB 8 న్యూస్ ఛానల్ సీఈవో ) ను ఆదివారం హైదరాబాద్ ఉప్పల్ ప్రధాన కార్యాలయం నుంచి అంతర్జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్, అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి గూడెం మధు గౌడ్ ఆదేశాలతో అధికారికంగా నియమించారు. నూతనంగా ఎన్నికైన రాఘవేందర్ మీడియాతో మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ లోపు ఏర్పాటు చేయబోయే అసోసియేషన్ జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నా వంతుగా 350 మంది సభ్యత్వం ఇప్పిస్తానని, అదేవిధంగా రెండు వారాల్లో నాకు సంబంధించిన జిల్లా అధ్యక్షులను నియామకానికి ఏర్పాటు చేస్తానని, అసోసియేషన్ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని, నా ఎన్నికకు సహకరించిన టైగర్ పురం సంతోష్ కుమార్,గూడెం మధు గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## రంజన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**- ఎంపిపిఎస్ ఆర్ కె పురం ఎస్జీటీ సయ్యద్ రూహీ**

సికింద్రాబాద్,మార్చి 31 (వార్తా వేదిక సూర్య): సోమవారం రంజన్ పండుగ వేడుకలు పురసర్కరించుకొని శు భాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ఎంపిపిఎస్ అర్ కె పురం ఎస్జీటీ సయ్యద్ రూహీ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... ప్రతి ఒక్కరికి అల్లాహ్ అనుగ్రహం అనునిత్యం ఉండాలని, మీ జీవితంలో సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. అలాగే ప్రతి ఒక్క కుటుంబంలో మంచి జరగాలని ఆ యొక్క అల్లాహ్ ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని పేర్కొన్నారు.



# చిలుకూరులో ఘనంగా ఈద్ ఉల్ ఫితర్

### జామీయా మజీద్‌లో రంజాన్ వేడుకలు కన్నుల పండుగ జరిగాయి

### ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు



మొయినాబాద్ మున్సిపాలిటీ, మార్చి 31 (వార్తా వేదిక సూర్య): మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరులో సోమవారం నాడు ముస్లిం సోదరులు ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగను భక్తిశ్రద్ధ లతో ఘనంగా జరుపుకున్నారు.. ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు చివరి రోజైనా రంజాన్ పర్వదినాన్ని ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు

భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక నమాజ్ చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుంటూ "ఈద్ ముబారక్" తెలియజేశారు. ఈ సందర్భంగా, ముస్లిం పెద్దలు మైనార్టీ కోఆప్షన్ మెంబర్ మక్బూల్, మైమూద్, ఖదీర్, మాట్లాడుతూ రంజాన్ అంటే పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు భక్తితో ఉపవాసరాలు చేసి రంజాన్ పండుగ జరుపుకుంటున్న ప్రతి సోదరుడికి ఈద్ ముబారక్ తెలియజేశారు అందరూ బాగుండాలని మత సామరస్యాన్ని, సామాజిక ఐక్యతను పెంపొందించేందుకు ఇలాంటి పండుగలు దోహదపడతాయని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా అందరూ పరస్పర ప్రేమ, సౌహార్దంతో మెలగాలని, సమాజంలో శాంతి, స్థిరత్వం నెలకొనాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. వేడుకల్లో స్థానిక , ముస్లిం పెద్దలు, ఈద్గా కమిటీ సభ్యులు, , స్థానిక ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పండుగ సందర్భంగా మసీదు పరిసరాల్లో ప్రత్యేక అలంకరణలు, వెలుగుల కాంతులతో అలరించారు. ఈ కార్యక్రమంలో మైబూబ్, అహ్మద్ , జలీల్, నియాజుద్దీన్, అజీ ముద్దీన్, పిల్లలు, యువత, వృద్ధులు ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే ఉత్సవాల ఆహ్వాన పత్రం ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



మైలర్‌దేవ్‌పల్లి, మార్చి 31 (వార్తా వేదిక సూర్య): రాజేంద్రనగర్ శాసనసభ్యులు, టీ ప్రకాష్ గౌడ్ సోమవారం మహాత్మా జ్యోతిరావు పూలే ఉత్సవాల ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, మహాత్మా పూలే గారిని స్మరించుకుని, ఆయన ఉత్సవాలను ఘనంగా నిర్వహించా లని సూచించారు. ఆయన ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన మహానుభావుని గురించి ఆయన ప్రస్తావిస్తూ, దేశానికి చేసిన ఆయన సేవలను మనం మరచిపోకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కె. కృష్ణమాచారి, మాజీ అధ్యక్షులు డి. సత్యనారాయణ ముదిరాజ్, కరణం యాదయ్య ముదిరాజ్, అడికె అర్జున్, భంగి శ్రీను, మల్లికార్జున గౌడ్, కొండల్ ముదిరాజ్, కాశీగారి యాదగిరి, ప్రస్తుత ఉత్సవాల అధ్యక్షుడు బండారి శంకర్, ఉపాధ్యక్షులు నారమోని రాధాకృష్ణ, కొంపల్లి జగదీష్, వేముల రమేష్, కె. హరికిషన్ గౌడ్, కె. కిరణ్ చారి, ప్రధాన కార్యదర్శి ముదుమాల శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శులు మామిళ్ల మహేష్, దయానంద్, రాసారి ప్రశాంత్ గౌడ్, ఎంజీ విజయ్, కోశాధికారి పుంజ్జాల శ్రీనివాస్ గౌడ్, ఉప కోశాధికారి వర్కల చందు, మీడియా సెల్ కన్వీనర్ బుడిగేల బాబురావు, సలహాదారులు కాసోజు మల్లేష్ చారి, సంబారపు వెంకటేష్ నేత, రాధాకిషన్, నారాయణ, సురేష్, రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 25వ వివాహ వార్షికోత్సవ వేడుక

### బిజెపి సీనియర్ జిల్లా నాయకుడు గున్నాల గోపాల్ రెడ్డి, సరిత రెడ్డి దాంపత్య జీవితానికి 25 వసంతాలు

### కన్నుల పండుగగా జరిగిన వేడుక శుభాకాంక్షల వెల్లువ

మొయినాబాద్, మార్చి 31 (వార్తా వేదిక సూర్య): మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హిమాయత్ నగర్ మున్సిపల్‌లోని వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం చిలుకూరు మున్సిపాలిటీకి చెందిన బిజెపి సీనియర్ జిల్లా నాయకుడు గున్నాల గోపాల్ రెడ్డి, సరిత రెడ్డి దంపతులు తమ 25వ వివాహ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ స్వామి పాల్గొని దంపతులను ఆశీర్వదించారు శుభాకాంక్షలు తెలిపారు ఈ ప్రత్యేకమైన కార్యక్రమాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, మండల నాయకులు, పెద్దలు మరియు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై వేడుకను మరింత శోభాయమానం చేశారు. వేడుకలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకోగా, అతిథులు శాలువా, బొక్కెలు అందజేసి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ప్రత్యేక శుభా కాంక్షలు తెలియజేసి, గోపాల్ రెడ్డి, సరిత రెడ్డి దంపతులు అనేక సంవత్సరాలు ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు.



## "ఈద్-ఉల్-ఫితర్ పర్వం అందరి జీవితంలో సంతోషం, శాంతి, ఐక్యతను తీసుకురావాలి: ప్రేమ్ గౌడ్, ధనుంజయ్"

మైలర్ దేవ్ పల్లి, మార్చి 31 (వార్తా వేదిక సూర్య): రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినం సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవపల్లి డివిజన్ లో పలువురు ముస్లిం సోదరులను వారి నివాసంలో కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా డివిజన్ సీనియర్ నాయకులు టీ. ప్రేమ్ గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ ధనుంజయ్ మాట్లాడుతూ, "రంజాన్ పర్వదినం సమాజంలో సోదరత్వం, శాంతి మరియు ఏకతా యొక్క ప్రగటనం. ఈ పవిత్రమైన రోజు మనం మనం ఒకరినొకరు అంగీకరించి, సహనంతో, దయతో జీవించాలని గుర్తించాలి.



ఈ రోజు మనందరికీ నూతన ఆశలను, సానుకూల మార్పులను తీసుకురావాలని మేము కోరుకుంటూ నమన్నారు. ఈద్-ఉల్-ఫితర్ పర్వం అందరి జీవితంలో సంతోషం, శాంతి, మరియు అదృష్టాన్ని తీసుకురావాలని ఆశిస్తున్నామన్నారు"
అదే విధంగా, రంజాన్ పండుగలో శాంతి మరియు ఐక్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో అన్నె శ్రీనివాస్ రెడ్డి, అంజీ గౌడ్, యంజాల శేఖర్, రామకృష్ణ రెడ్డి, జంగీర్ భాయ్, రహీమ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ పార్టీ మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడిగా శంబోనొల్ల వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నిక

### కేసీఆర్ నాయకత్వమే మా లక్ష్యం

### మైలర్ దేవ్ పల్లి బిఆర్ఎస్ పార్టీ కొత్త దిశగా అడుగులు"


### కార్పొరేటర్, ఎమ్మెల్యే స్థానాలపై గురి"

మైలర్‌దేవ్‌పల్లి, మార్చి 31 (వార్తా వేదిక సూర్య): రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో, మాజీ విద్యాశాఖ మంత్రి మరియు మహేశ్వరం ఎమ్మెల్యే పాటోళ్ళ సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పాటోళ్ళ కార్తీక్ రెడ్డి సమక్షంలో మైలర్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ కు చెందిన శంబోనొల్ల వెంకటేష్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వెంకటేష్, తన ఎన్నిక తర్వాత, జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి మరియు కార్తీక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా, వెంకటేష్ మాట్లాడుతూ, డివిజన్ అభివృద్ధిపై పలు కీలక అంశాలను ప్రస్తావించారు.

తెరిపించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, ప్రజలు ఆ పార్టీ ప్రభుత్వంతో తేలికపడుతున్నారని పేర్కొన్నారు. ఆయన మరింతగా, వచ్చే ఎన్నికల్లో కార్పొరేటర్, ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకునేందుకు దిశగా ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. వెంకటేష్, ప్రజలు కేవలం కేసీఆర్ ను మాత్రమే ఆదరిస్తున్నారని పేర్కొంటూ, ప్రతి ఒక్కరిని కలుపుకునే ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి, డి రమేష్ ముదిరాజ్, నోముల రాము యాదవ్, అంకెం రఘుయాదవ్, కొంపల్లి జగదీష్, చిరంజీవి, అశోక్ అనిత మహేష్, మసి రెడ్డి, అరుణ్ కార్తీక్ ముదిరాజ్, రవి ముదిరాజ్, సోమ సందీప్, యాదగిరి భాస్కర్, గంజి ధనుంజయ్, ఎస్ మల్లేష్, విజయ్ సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్

మైలర్‌దేవ్‌పల్లి మార్చి 31 (వార్తా వేదిక సూర్య): రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్దేవపల్లి డివిజన్‌లో ఈ రోజున ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం స్థానిక ముస్లిం సోదరులతో కలిసి వారి నివాసంలో శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రంజాన్ పండుగ మానవత్వం, దయ, అనుకంప మరియు శాంతి యొక్క సందేశాలను మనలో నింపుతుంది. ఈ పండుగ మన జీవితంలో సద్బుద్ధి, మర్యాద మరియు పరస్పర గౌరవాన్ని పెంచుతుంది. ప్రతి మనిషి గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఈ పండుగ ఒకటే పరిమితి కాకుండా, ప్రపంచంలో ప్రతి మతాన్ని గౌరవిస్తూ, సమాజంలో శాంతి మరియు సమన్వయాన్ని నిర్మించడానికి మేము ప్రేరణ పొందాలి. ఈ సందర్భంగా, మనం అన్ని కులాలు, మతాలు, జాతుల మధ్య శాంతి మరియు ఐక్యతను పెంచాలని కోరుకుంటున్నాను. అని అన్నారు. ముస్లిం సోదరులతో కలసి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన వారితో మరింత సమాజ సేవా కార్యక్రమాలపై చర్చించారు.



# మోత్కూరులో ఉగాది బోనం ఆత్మగీతం ఆడియో ఆవిష్కరణ

**మోత్కూరు, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** ఉగాది పర్వదినం తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ లేని విధంగా యాదాద్రి జిల్లా మోత్కూరులో ఉగాది వేడుకలు గత 80 ఏళ్ల నుంచి జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో మోత్కూరు కు చెందిన ప్రముఖ సినీగీయ రచయిత అభినయ శ్రీనివాస్ రచించి స్వరకల్పన చేసిన "ఉగాది బోనం" మోత్కూరు ఆత్మగీతం ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం రాత్రి ఉగాది ధూమ్ ధామ్ గా జరిగింది.. స్థానిక బొడ్రాయి బజారులో మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ముందుగా తెలంగాణ కళాకారుల ఆర్కెస్ట్రా బృందం ఆలపించిన ఉద్యమ పాటలు జానపద పాటలతో కళాకారులు శంకర్ బాబు,మా పల్లె శంకర్,వెన్నెల నాగరాజు, సంధ్య బండ వెంకన్న తదితరులు పాటలతో ప్రేక్షకులను ఉర్రూత లూగించారు. ఈ కార్యక్రమానికి అభినయ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి జబర్దస్త్ కమెడియన్ డాక్టర్ రాజమౌళి తెలంగాణ ఉద్యమ నాయకులు కల్వల ప్రకాశరాయుడు చేతుల మీదుగా సి.డి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ అభినయ శ్రీనివాస్ కు మోత్కూరు




అంటే వల్లమాలిన ప్రేమ అని మోత్కూరు గొప్పతనాన్ని తెలియ జేస్తూ ఆత్మగీతం వ్రాయడం చాలా ఆనందం కలిగించిందని అన్నారు. మోత్కూరు చరిత్రను భావితరాలకు అందించాలని సదుద్దేశంతో తన పాటలో మోత్కూరు ప్రముఖల చిత్రాలు వీడియోలతో రూపొందించిన పాట అద్భుతంగా ఉందని అభినందించారు. అనంతరం ఈకార్యక్రమానికి హాజరైన జబర్దస్త్ కమెడియన్ డాక్టర్ రాజమౌళి మాట్లాడుతూ అభినయ శ్రీనివాస్ అంటే మోత్కూరు పరిమితం కాదు...తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన దైన శైలిలో ఉస్మానియా విద్యార్థి ఉదయించిన కిరణామా.. వీర తెలంగాణమా.. నాలుగు కోట్ల ప్రాణమా అంటూ.. పాటలు పాడి తెలంగాణ రాష్ట్రంలో శ్రీనివాస్ మంచి పేరు తెచ్చుకున్నారని ప్రశంసించారు. అనంతరం రాజమౌళి తనదైన శైలితో కామెడీ పాటలు పాడుతూ ఆహుతులను కడుపుబ్బ నవ్వించారు. పాట రచయిత అభినయ శ్రీనివాస్ మాట్లాడుతూ మోత్కూరుతో తనది జన్మజన్మల బంధం అని ఇంతటి చరిత్ర కలిగిన మోత్కూరులో పుట్టడం తన అదృష్టమని. తన గురువులు రాజయ్య, అనంత చారి లక్ష్మి ఉపాధ్యాయులు నేర్పిన అక్షర భిక్షే తన పాటలు అని వారి ఆశీర్వాదాలు నా ఎదుగుదలకు బలమని అన్నారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. సతీష్ కుమార్ తెలంగాణ సాంస్కృతిక కళాకారులు అంబటి వెంకన్న,,కోదారి శ్రీనివాస్ అభినయ కళా సమితి ఉపాధ్యక్షులు సతీష్ ,చారి,సహాయ కార్యదర్శి గుంటి దేవా ,అభ్యుదయ కళా నిలయం కార్యదర్శి ఎస్ ఎన్ చారి, ,ప్రజాభారతి అధ్యక్షులు దేవినేని అరవిందరాయుడు ,స్థానిక ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, తిరుమలగిరి గెజిటెడ్ హెడ్మాస్టర్ దామెర శ్రీనివాస్ పుర ప్రముఖులు, రచయితలు కళాకారులు ,గాయకులు పాల్గొన్నారు.







# అంబరాన్నంటిన ఉగాది సంబరాలు

## తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ లేని విధంగా మోత్కూరులో ఎడ్లబండ్ల ప్రదర్శనలు - ముత్యాలమ్మకు బోనాలు

**మోత్కూరు, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** ఉగాది పండుగ వచ్చిందంటే తెలుగు రాష్ట్రాలలో ఎక్కడలేని విధంగా మోత్కూరులో ప్రజలు విన్నుతంగా జరుపుకుంటారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లోకి డప్పు చప్పులతో చలి బోనాలతో మహిళలు చేరుకుంటారు.

బోనాల మధ్యలో ఉంచి శివసత్తుల శిగాలతో ఆడుతూ పాడుతున్న క్రమంలో ఆ బోనాలతో చుట్టుగా ఎడ్ల బండ్ల ప్రదర్శనలు, బైక్ విన్యాసలతో ఓలింగా.. ఓలింగా అంటూ ప్రదర్శనలు చేశారు. ఇక్కడ ఉగాది అంటేనే స్పెషల్ షడుచులతో కూడిన ఉగాది పచ్చడి ఇళ్లలో మామిడి తోరణాలు, చికెన్, మటన్ చికెన్‌లతో మందు,విందులతో 8 దశాబ్దాల నుంచి వస్తున్న ఆనవాయితీ. నాన్ వేజ్ ఉగాదిని ఆదివారం నాడు మోత్కూరు ప్రజలు సంబరాలు జరుపుకున్నారు.

ఉదయం ముత్యాలమ్మకు మేకలు కోళ్లు బలిచ్చారు. అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి శాకలు పోశారు. ముత్యాలమ్మకు భక్తిశ్రద్ధలతో చేసిన చలి బోనాలను మహిళలు మధ్యాహ్నం పెద్ద ఎత్తున తూర్పున ఉన్న చెరువు కట్ట ముత్యాలమ్మకు పడమర సుందరయ్య కాలనీలో ఉన్న బోనాలకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో పంచాంగం ఆదివారం సాయంత్రం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో, కల్వల సుధాకర్ ఇంటి ఆవరణలో అర్చకులు పారు నంది సూరిబాబు శర్మ పంచాంగ శ్రవణంచదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు కల్వల ప్రకాష్ రాయుడు, గుర్రం లక్ష్మి నర్సింహ్మా రెడ్డి, గుండగోని రామచంద్రు గౌడ్, బయ్యని రాజు, పురుగుల మల్లయ్య,జంగ శ్రీను, పట్టూరి అంజయ్య, మద్రి ఆనందం, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# అసభ్యకరమైన అందాల పోటీలను నిలుపుదల చేయాలి

## మహిళా సమైక్య ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ

**మోటకొండూరు,(వార్తా వేధిక సూర్య)** మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామ శాఖలో భారత జాతీయ మహిళా సమైక్య మోటకొండూరు మండల మహిళ మూడవ మహాసభ సిపిఐ కార్యాలయంలో మంచాల పద్మ అధ్యక్షతన నిర్వహించారు.ఈ మహాసభకు ముందుగాజాతీయ మహిళా సమైక్య జెండాను యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా సమైక్య ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ జెండా ఆవిష్కరించారు. అనంతరం మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో మహిళలకు జరుగుతున్నటువంటి అత్యాచారాలు అఘాయిత్యాల పైమహిళలను చైతన్యపరిచి సంఘటితంగా పోరాటాలు చేయవలసిన బాధ్యత మహిళదే అని అన్నారు. రాష్ట్రస్థాయిలోమహిళలకు రక్షణ కరువైందని మహిళలపై అత్యాచారాలు మానభంగాలు వ్యక్తిగత హింసలకు పాల్పడుతున్న నేరాలను చట్టాలుఅవలంబించడంలో విఫలం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలకు చట్టసభలలో సగం రిజర్వేషన్ స్థాయిని అమలు పరచడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ప్రభుత్వాలు అసభ్యకరమైన అందాల పోటీలను రద్దు పరచాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు .మహిళల అభివృద్ధి సాధికారతను సాధించేంతవరకు మహిళా సంఘాలు ఐక్యంగా ఉద్యమాలు పోరాట నిర్వహించాల్సిన బాధ్యత మనదే అని అన్నారు. మిస్ వరల్డ్ అందాల పోటీలను రాష్ట్ర ప్రభుత్వము




ప్రోత్సహించడానికి తప్పుపట్టారు, రాష్ట్ర ప్రభుత్వము మహిళలకు ఉద్యోగ సృష్టికి పథకాలను ప్రవేశ పెట్టడంలో మహిళా భద్రత ను నిర్ధారించడంలో మహిళపై జరుగుతున్న హింసాత్మకమైన చర్యలపై తగిన చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ అమలు పరచడంలో, కొంతమేరకు బస్సులలో మహిళలకు రవాణా రంగంలో ప్రాధాన్యతను ఇచ్చిన మీగతా గ్యారంటీ పథకాలు అమలు కొరకు ముఖ్యంగా వృద్ధాప్య వికలాంగుల ఒంటరి మహిళల పెన్షన్ సౌకర్యము అర్హులైన పేద మహిళలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇంటి నివేశ స్థలాలను అందజేయడంలో ప్రభుత్వంపై మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలను చైతన్యపరిచి ఉద్యమాలు పోరాటాలు నిర్వహించాలని అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి, గాదెగాని మాణిక్యం సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై వివక్షత చూపిస్తున్నారని మహిళలకు చట్టసభలలో 50% రిజర్వేషన్ మహిళలకు సాధికారత పూర్తిస్థాయిలో అమలయినప్పుడే మహిళలకు రక్షణగా చట్టాలను కఠినంగా అమలు పరచాలని అన్నారు. మహాసభలో పిలుపునిచ్చారు. ఈ మహాసభలో పాల మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి మంచాల రాధమ్మ, రేపాక ఉమా, శనిగారం భాగ్యమ్మ ,మంచాల పద్మ, మంచాల మాధవి ,ఆలేటి సబిత ,నల్ల మహేశ్వరి ,నాగమ్మ ,బోళ్ల స్వప్న,నల్ల మహేశ్వరి ,ఇంద్రియాల నాగమ్మ,మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు,మండల నాయకులు పసుల నరసింహ, సునీలు, మధు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## కొల్లూరి ఆంజనేయులు సిపిఎం పార్టీ మోటకొండూరు మండల కార్యదర్శి డిమాండ్

**మోటకొండూరు,మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** మోటకొండూరు మండలంలోని డబల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద కాలనీ వాసులతో సమావేశం నిర్వహించడం జరిగింది ముత్యాలు సంతోష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ,ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని గత ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలనుఅమలు చేయకుండా కాలయాపన చేస్తూ పూర్తిగా విస్మరించిందని ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే ప్రజలకు అందించాలని అన్నారు.

కాలనీలో పేరుకుపోయిన సమస్యలు చాలా ఉన్నాయని



మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని కాలనీలో సిసి రోడ్లు పోయాలని చీడపురుగులకు అడ్డగా మారిందని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని దాని చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు నిర్మించింది ఇచ్చింది కానీ వారికి వసతులు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మండల ప్రభుత్వ అధికారులు సందర్శించాలని అందులో నెలకొన్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని,వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని వారికి సూచించారు మండల వ్యాప్తంగా ఉన్నపెండింగ్ సమస్యలు ప్రజా సమస్యలు పరిష్కారం కోసంఏప్రిల్ 2వ తేదీన మండల తహసిల్దార్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ముత్యాలు సంతోష్ బెల్లంకొండ లక్ష్మి గంజి సంతోష ముత్యాలు మాధవి బోళ్ల పద్మ ఉండాడి బాల నర్సమ్మ గోరంటి నరసింహ ఏదు హేమలత ఉండాది నరసింహ చంద్రమ్మ లలిత జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం ఆధ్యాత్మికతకు ప్రతిరూపం

## చిట్యాల మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ జహంగీర్ ఫాతిమా

**చిట్యాల, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** రంజాన్ మాసం ప్రతి మనిషిలో ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని చిట్యాల మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ జహంగీర్ ఫాతిమా అన్నారు. రంజాన్ పర్వదినాన్ని తన నివాసంలో సోమ వారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు పలువురు ఆయనతో పాటు వారి కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి, ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పరస్పరం ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జహంగీర్ ఫాతిమా మాట్లాడుతూ అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో తరాబీ ప్రార్థనలతో ఎంతో పుణ్యం లభిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు మొహమ్మద్ జాహేద్, మొహమ్మద్ షాహేద్, మొహమ్మద్ ఆసీఫ్, అమాన్, ఫరాన్, ఫాజ్, ఇంతియాజ్, అజ్జిమ్, కిషన్ లాడ్ ఖాధియన్, తదితరులు పాల్గొన్నారు.









# ఏ మొహారాజ్ మశీద్‌కు శవపేటిక అందజేత

**మోత్కూరు, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు పట్టణంలోని కాశవారిగూడెం కాలనీలో ఉన్న ఏ మహారాజ్ మశీద్ కు కీ.శే. గుంషావలి జ్ఞాపకార్థం పేరిట వారి సతీమణి సహణ బేగం,కుమారులు ముభారక్, ఇన యాత్ అలీ. కూతురు మో భాను కుటుంబ సభ్యులు కలిసి 40 వేలు విలువ చేసే శవ పేటిక (డెడ్ బాడీ మోసే పరికరం) తో పాటు టేబుళ్లు మశీదు కు సోమవారం నాడు అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మసీదులో చేసే కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కాశవాడ కాలనీ లో ఉన్న మజీద్ శవపేటిక, టేబుళ్లు అందించినందుకు ఆ కాలనీ ఉన్న ముస్లిం సోదరులు గుంశవలి కుటుంబసభ్యులను అభినంధించారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

**నారాయణపురం,మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లీం సోదరులు మండల కేంద్రంలోని ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేసి రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహబూబియ మస్జిద్ కమిటీ అధ్యక్షుడు హాశం ఫారుకి మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం



పెద్దలు అక్బర్ అలీ, గౌస్ ఉద్దీన్ ఖురేషి, నయీమ్ షరీఫ్, అష్రాఫ్, ఇమ్రాన్, నజీముద్దీన్ కురేషి, యూసఫ్ ఖాన్, ఇసా మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్. మాజీ వార్డ్ నెంబర్ అడ్డు ఎండి జాంగిర్ ఖాన్, హర్షద్ పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** మండలం పట్టణ కేంద్రంలో సోమవారం ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు



చేశారు. ఒకరి నొకరు ఆ లింగం తీసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మసీదు ఇమామ్ అబ్దుల్ సమద్ ముఫ్తి, మసీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం అలీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ షరీఫ్, మహమ్మద్ అలీ పుల్లా, సయ్యద్ సాదిక్, సయ్యద్ అజ్జు, మహమ్మద్ జహంగీర్, సయ్యద్ ఏజాస్, రసూల్, సయ్యద్ అబ్బాస్, నదీమ్, అన్వార్, జమీల్, అక్బర్, హైమద్, షేక్ జహంగీర్, వహీద్, గాలిబ్ సాహెబ్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 31/03/2025, సోమవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 66,44,697/-**

**శ్రీ స్వామి వారికి 2400 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 1,20,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 2,83,350/- |
| కైంకర్యములు | - | 1600/- |
| సుప్రభాతం. | - | 9,600/- |
| బ్రేక్ దర్శనం. | - | 4,63,800/- |
| వ్రతాలు | - | 2,65,600/- |
| వాహన పూజలు | - | 25,600/- |
| VIP దర్శనం | - | 11,25,000/- |
| ప్రచారశాఖ | - | 32,800/- |
| పాతగుట్ట | - | 42,090/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 8,52,500/- |
| యాదఋషి నిలయం | - | 1,80,026/- |
| సువర్ణ పుష్పార్చన | - | 1,38,948/- |
| శివాలయం | - | 16,300/- |
| శాశ్వత పూజలు. | - | 50,000/- |
| పుష్కరణి | - | 1650/- |
| ప్రసాదవిక్రయం | - | 18,45,410/- |
| లాకర్స్ | - | 340/- |
| అన్నదానం | - | 51,511/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 11,22,572/- |
| ఇతరములు | - | 16,000/- |



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## సామాజిక సేవలో మరింత ముందుండాలి

**మోత్కూరు,మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మండలం పనకబండ గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బత్తిని రాజు గౌడ్ సామాజిక సేవలలో మరింత సేవా కార్యక్రమాలు ముందుకు తీసుకుపోయి ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ సర్పంచులు సూ ధగాని పాండు గౌడ్, బత్తిని తిరుమలేష్ గౌడ్ అన్నారు. సోమవారం నాడు పనకబండ గ్రామంలో కంతమహేశ్వర స్వామి ఆలయం వద్ద రాజుకు దౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కారుపోతుల ముత్యాలు, బత్తిని వెంకటేష్, బత్తిని ధర్మయ్య, సూధగాని రఘు, ధర్మమ్మ ,బత్తిని శ్రీను,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మోత్కూరు, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మండలం పనకబండ గ్రామంలో వడ్డేపల్లి లక్ష్మయ్య, వడ్డేపల్లి శంకర్ జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు వడ్డేపల్లి పరుశరాములు, సైదమ్మ స్వగ్రామమైన పనకబండ గ్రామంలో చలివేంద్రాన్ని సోమవారం నాడు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు సూదగాని పాండు, బత్తిని తిరుమలేష్ మాట్లాడుతూ చలివేంద్రాన్ని పనకబండ ప్రజలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుషిపాక నర్సింహ్మ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మాన్ కీ బాత్ వీక్షించిన భా.జ.పా నాయకులు



**మోత్కూరు, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాన్ కీ 120వ, ఎపిసోడ్ కార్యక్రమాన్ని ఆదివారం నాడు మోత్కూరు మండల భా.జ.పా నాయకులు టీవీల ముందు వీక్షించారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్ష కార్యదర్శులు గుదే మధుసూదన్ యాదవ్, గుంటి సతీష్, నోముల వెంకన్న, దీటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు వికాస సమితి అధ్యక్షుడుగా కలిమెల నర్సయ్య నియామాకం

**మోత్కూరు,మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** సమాచార హక్కు వికాస సమితి మోత్కూరు మండల అధ్యక్షుడు కలిమెల నర్సయ్యను నియమిస్తున్నట్లు ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రమాధ కృష్ణా రెడ్డి సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో , ఇతర ప్రాంతాలలో ఎక్కడైతే అవినీతి జరిగితే సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకొని ప్రజలకు న్యాయం చేసే కృషి చేయాలని కోరారు. స.వి.స.అధ్యక్షుడు ఎన్నికైన నర్సయ్య మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా అవినీతి జరిగిన ప్రజలకు, ఎవరైనా ఇబ్బందులు గురైనట్టయితే తాను అక్కడే ఉండి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు.నాపై నమ్మకంతో స.వి.స.అధ్యక్షుడుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రమాధ కృష్ణా రెడ్డి కి నర్సయ్య కృతజ్ఞతలు తెలిపారు.



## మోత్కూరులో ఘనంగా రంజాన్ వేడుకలు

**మోత్కూరు, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మోత్కూరు పట్టణంలో ముస్లిం సోదరులు సోమవారం నాడు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో ఉన్న ఈద్గా మశీదు వద్దకు ముస్లిం సోదరులు చేరుకొని ప్రత్యేక పార్ధనలు చేశారు. ముస్లిం మత ప్రార్ధనలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మోత్కూరు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ ఈద్ కమిటీ కాజు భాయ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ సమీర్ ,మహ్మద్ అలీ, మజీద్, ఇబ్రహీం, సలీమ్, జానీ ఆయాజ్, కలిమ్, పర్వేజ్, సమీర్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులపై పోలీసుల దాడి అప్రజస్వామికం

## ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్



**రామన్నపేట, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమి వేలాన్ని ఆపాలని ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల దాడి అప్రజాస్వామికమని సోమవారం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ తెలిపారు. పరిపాలన నడపడానికి డబ్బులు సరిపోవడం లేదని విద్యార్థులు చదువుకునే యూనివర్సిటీల భూములను వేలం వేయడం హేయమైన చర్య అని దీన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. వందలాది బుడోజర్లతో పచ్చని అడవిని నాశనంచేసి కార్పొరేట్లకు కట్టబెడితే విద్యార్థులు ఊరుకోరని అన్నారు.ఓవైపు తెలంగాణ రాష్ట్రానికి ఉద్యమ కేంద్రమైన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థుల నిరసన కార్యక్రమాలకు అనుమతించకుండా మరోవైపు సెంట్రల్ యూనివర్సిటీలో భూములను అమ్మడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని. 6 గ్యారంటీలతోపాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యం అని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ సర్కార్ ప్రజాస్వామ్యతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులపై కిరాతకంగా దాడి చేసి పోలీసులను ప్రయోగించడం సరైంది కాదని వెంటనే భూముల వేలాన్ని ఆపాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మేకల శివకుమార్, అజయ్ బత్తిని సందీప్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రియాలలో ప్రముఖులకు ఉత్తమ అవార్డులు

**భూదాన్ పోచంపల్లి,మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని ఇంద్రియాల గ్రామంశ్రీ రాజగోపాలస్వామి దేవాలయంలో వివిధ వృత్తులలో విశిష్ట సేవలందించిన వారికి ఉగాది పురస్కారాలు సోమవారం అందజేశారు.
ఉత్తమ గ్రామ అభివృద్ధి సహాయ సేవా తప్త అవార్డు గ్రహీత ప్రముఖ వ్యాపారవేత పాలెం శివకృష్ణ ,
ప్రముఖ వ్యాపారవేత్త ధీరావత్ వెంకటేష్ నాయక్ ,
ప్రముఖ వ్యాపారులు యూనిస్ పటేల్ ,
ఉత్తమ గ్రామ సామాజిక సేవకుడు మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్ , ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు బద్దం నరసింహ
ఉత్తమ గ్రామ సేవకుడు అవార్డు పబ్బు యాదయ్య,
ఉత్తమ బ్యాండ్ వాయిద్య కళాకారుడు చింతల బుచ్చయ్య,
ఉత్తమ భజన గాయకుడు ఎర్ర చిన్న శంకరయ్య ,
ఉత్తమ గ్రామ ఎన్ఆర్ఐ దాత అవార్డు గడ్డం శ్రీనివాస్ ,
ఉత్తమ గ్రామ ఫౌండేషన్ అవార్డు, దేవిక ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర వెంకటేష్ ,
ఉత్తమ భాగవత కళాకారుడు రేవెల్లి స్వామి ,
ఉత్తమ సంకెల మైసమ్మ అమ్మవారి సేవకుడు పానుగంటి నారాయణ, ఉత్తమ రాజగోపాలస్వామి సేవకుడు మొగిలిపాక ఎల్లయ్య , ఉత్తమ జానపద గాయకుడు గంగాపురం జంగయ్య,
ఉత్తమ భజన వాయిద్య కళాకారుడు మొగిలిపాక గోపాల్ , ఉత్తమ మద్దె ల వాయిద్య కళాకారుడు మొగిలిపాక సత్తయ్య,
ఉత్తమ డప్పు కళాకారుడు మొగిలిపాక ఇస్తారి,
ఉత్తమ గ్రామకవి గడ్డం శేఖర్, ఉత్తమ జానపద



గాయకుడు గంగాపురం జంగయ్య లకు రాజగోపాల స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ చింతల రామకృష్ణ అందజేశారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ప్రతినిధులు ఎర్ర విక్రమ్ గౌడ్, పావిరాల దయాకర్, ఉడతల వాసుదేవ్, మొగిలి పాక శంకరయ్య, దొడ్డి సుధాకర్, కుమ్మరి బుచ్చిబాబు, నాయకులు పానుగంటి లింగస్వామి, బద్దం రాజేశ్వర్, పావురాల మహేందర్ వంగిటి జంగారెడ్డి భీమగో ని రాజారాం తదితరులు పాల్గొన్నారు.


# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సిపిఎం నాయకులు

**మోత్కూరు,మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** అసమానతలు తొలగించి, మత సామరస్యానికి, ఆత్మీయ సోదర బావాన్ని పెంచే సామూహిక నమాజ్ మాసమే రంజాన్ పండుగ అని, దానిని భక్తి శ్రద్దలతో



జరుపుకుంటారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. సోమవారం నాడు రంజాన్ పండుగ సందర్భంగా మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వ ర్యంలో ఆ గ్రామంలోని ముస్లిం (కాశవారు)సోదరులను వారి కుటుంబాలను కలిసి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్యాగం, సహనం, దయ, సేవాబావం లాంటి మహోన్నతమైన విలువలకు ప్రతీక రంజాన్ పండుగ"నే అన్నారు. మతసామరస్యాన్ని ప్రోత్సహిస్తూ, శాంతి సౌభ్రా తృత్వం, ఐక్యత అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. నెల రోజుల పాటు ఉపవాసం పాటిస్తూ, ఇతరుల కష్టాలను తెలుసుకోవడం పేదవారిని ఆదుకోవడం లాంటి అధ్యాత్మిక స్ఫూర్తిని మానవాళికి ప్రతిబింబించే పవిత్రమైన మాసమే రంజాన్ అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, మెతుకు సాయిలు, అన్నవరం వెంకటయ్య, ఎస్ .కె. కమాల్ బాబు, బడేసాబ్, ఎండీ హుస్సేన్, సలీమ్, మహబూబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు దత్తప్పగూడెంలో ఎమ్మెల్యే సామేల్‌చే సన్నబియ్యం పంపిణీ



**మోత్కూరు, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో ఏప్రిల్ 1న స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ చేతుల మీదుగా రేషన్ షాప్ నుండి అందించే సన్నబియ్యాన్ని ఉదయం 10:00 గంటలకు ప్రారంభిస్తారని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ తెలిపారు.సోమవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నిక మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని మాట మీద నిలబెట్టుకుందన్నారు. ఈకార్యక్రమాన్ని మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం నిత్యవసర వస్తువులు పంపిణీ



**భూధాన్ పోచంపల్లి,మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జట్ల రాము కుటుంబానికి అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బియ్యం నిత్యవసరాల వస్తువులను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అభినవ యూత్ అధ్యక్షుడు జోగు రవీందర్, కార్యదర్శి వేముల నరేష్ , కోశాధికారి వల్లాల బాలరాజు , సహాయ కార్యదర్శి కొయ్యడ లింగస్వామి , ప్రతినిధులు గుజ్జ పద్మ ఋషి, గంజి నరసింహ, జోగు లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ వేడుకలు

## కాటేపల్లి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** పవిత్రమైన రంజాన్ పండుగను ముస్లిం సోదరులు మోటకొండూరు మండలంలో కాటేపల్లి ఈద్గా వద్ద ఘనంగా జరుపుకున్నారు. జామై మసీదు కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ పాషా మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రత్యేక రంజాన్ పండుగ అని ,ముస్లిం సోదర సోదరీమణులు ఒక నెల రోజులు ఉపవాసం చేసి పవిత్రమైన రంజాన్ పండుగను ఈ రోజున ప్రార్థన జరిపరని అన్నారు.అల్లా యొక్క కృప అందరిపై ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ హబీబ్ యూసుఫ్ అబిద్, బురాన్ బషీర్ రహీం యూనస్ షానూర్ ఫయాజ్ జామై మసీద్ ఇమామ్ సబ్ అలీముద్దీన్ పాల్గొని వాడి ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు .

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డికి స్వాగతం పలికిన యూత్ కాంగ్రెస్ నేతలు

**ఆలేరు నియోజకవర్గం/వార్తా వేధిక సూర్య :** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా వారికి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ ,జిల్లా



ఉపాధ్యక్షుడు నందరాజ్ గౌడ్, ఆలేరు నియోజకవర్గ అద్యక్షుడు మంగ కిరణ్, ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, ముటకోండూర్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు బాల్ద సిద్దులు,భూమండ్ల ఉమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## యెల్లంల సంజీవ రెడ్డి సహకారంతో మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత


**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూర్ మండలం కొండాపురం గ్రామంలో ఇటీవల మరణించిన సిరిపంగా రామక్క కుటుంబానికి లిరాష్ట్ర కాంగ్రెస్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి రెడ్డి సహకారంతో 50 కేజీ ల బియ్యాన్ని గ్రామ



శాఖ అధ్యక్షులు కొప్పుల ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రోజు రామక్క కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి,పంజల పెంటయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడేటి భిక్షపతి, తుమ్మల రఘుపాల్,కొప్పుల మల్లారెడ్డి, కొండ పంచాక్షరీ కుంటుబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** మోటకొండూరు మండలంలోని తెర్యాల గ్రామనికి చెందిన బెల్లంకొండ జయమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/- రూ,,ఆర్థిక సహాయం



అందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో తన వెంట తెర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పంజల రాజు ,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,బొంగు పుల్లయ్య,వాకిటి విమల,ఇరుకుల సునీత నల్ల యాదగిరి,చామల జైపాల్ రెడ్డి,మంత్రి శంకరయ్య,పంజల రామనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరూ దరఖాస్తులు చేసుకోవాలి

**భూదాన్ పోచంపల్లి, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** రాజీవ్ యువ వికాస్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన అర్హులందరూ ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు . 21 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాలు వయసు కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు.

50 వేల నుండి నాలుగు లక్షల వరకు రాయితీ తో కూడిన ఆర్థిక సహాయం అందజేయబడునని తెలిపారు . అర్హులందరూ ఆన్లైన్లో ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకొని ఆధార్, రేషన్ కార్డ్ , ఆదాయ కుల ధ్రువ పత్రములు, డ్రైవింగ్ లైసెన్స్ పట్టాదార్ పాస్ పుస్తకం సదర సర్టిఫికెట్ (వికలాంగులైనచో), పాస్ ఫోటో జత చేసి ఏప్రిల్ 5లోగా సమర్పించాలని పేర్కొన్నారు. పట్టణవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి నివాసంలో ఉగాది వేడుకలు




**నల్గొండ జిల్లా ప్రతినిధి, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో విశ్వాసు నామ ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వేదపండితుల.. మంత్రోచ్చారణల మధ్య.. ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉగాది పచ్చడి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమల మానస వేణు.. సంగీత విభావరి కార్యక్రమం, పాలు మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్యం, ఆహూతులను అలరించింది. అనంతరం తెలుగు భాషా సాహిత్యం పై, విశేష కృషి చేసిన కవులకు కళాకారులకు... ఉగాది పురస్కారాలను అందజేశారు.

పురస్కారాలు అందుకున్న వారు: సాగర్ల సత్తయ్య , చిరువేరు లింగమూర్తి , పుట్ట బత్తుల రామకృష్ణ , దాసోజు జ్ఞానేశ్వర్ , కనకటి రామకృష్ణ , రావిరాల అంజయ్య , కోమటి మధుసూదన్ ,.. శాస్త్రీయ సంగీతవిభాగంలో తిరుమల మానస వేణు ,.. తబలా ప్రముఖ తబలా కళాకారులు జయప్రకాష్ , కీబోర్డ్ ప్లేయర్ లక్ష్మీనారాయణకి, శాస్త్రీయ నృత్య శిక్షకులు బాలు మాస్టర్‌లకు విశ్వాసునామ ఉగాది పురస్కారాలు అందచేసి.. శాలువా పూల మాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ. విశ్వాసు నామ సంవత్సరంలో తెలుగు వారందరికీ మంచి జరగాలని భగవంతుడు వారందరికీ ఆయురారోగ్యాలు కలిగించాలని. నల్లగొండ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, నల్లగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు చీర పంకజ్ యాదవ్,బొర్ర సుధాకర్, జె వెంకటేశ్వర్లు,నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ సింగం రామ్మోహన్, బక్క పిచ్చయ్య, కొండూరు సత్యనారాయణ,.. సింగిల్ విండో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి ధోటి శ్రీనివాస్,. మాజీ ఎంపీపీ కరీం పాషా, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, తిప్పర్తి నల్గొండ కనగల్ మండల పార్టీ అధ్యక్షులు.. పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, దేప వెంకట్ రెడ్డి, అయితగోని యాదయ్య, లు.. సింగం లక్ష్మి, మాజీ కౌన్సిలర్లు మారగోని గణేష్ రావుల శ్రీనివాస్ రెడ్డి, మెరుగు గోపి, మాజీ ఎంపీటీసీలు పోగాకు గట్టయ్య, ఊట్కూరు సందీప్ రెడ్డి, మాజీ సర్పంచులు గుండెబోయిన జంగయ్య, కోట్ల జయపాల్ రెడ్డి.. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కందుల లక్ష్మయ్య , తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పానీయాలు సేవిద్దాం - కృత్రిమ పానీయాలు మానేద్దాం

## - మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** టీఎస్ యుటిఎఫ్, జన విజ్ఞాన వేదిక నల్లగొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్లో ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ఉగాది షడ్రుసుల నిలయమని, ఈ పండగ నుండి ప్రకృతి పానీయాలు సేవిస్తూ కృత్రిమ పానీయాలు మానుకోవాలనీ, కృత్రిమ పానీయాల వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారని సోషల్ మీడియా పెద్ద ఎత్తున ప్రచారం చేయటం వల్ల జంక్ ఫుడ్స్ లాంటివి ఎక్కువ వాడుతున్నారని దీనివల్ల ఆరోగ్యాలకు నష్టం జరుగుతుందని అన్నారు. ఇది ఉగాది నుండి ప్రభుత్వ విద్యా రంగ రక్షణ కొరకు ఉపాధ్యాయులందరూ పనిచేయాలని తెలియజేశారు.

మారో ముఖ్య అతిథి అడిషనల్ ఎస్పీ రమేష్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ,యుటిఎఫ్ ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ,ఈ ఉగాది నుండి అందరూ ఆరోగ్యాలు




కాపాడుకుంటూ వేసవిలో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి, టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆరుణ జిల్లా కార్యదర్శి నరసింహ, నలపరాజు వెంకన్న,




పగిలి సైదులు, మురళయ్య, రవీందర్ ,ఎర్ర నాగుల సైదులు, కె .మధుసూదన్, ఇష్టికార్ అలీ, రవీందర్, రమణ, విమల, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లు - 2024ను వ్యతిరేకిస్తూ సీపీఎం నిరసన

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం మైనార్టీల హక్కులను భంగం కలిగిస్తూ పార్లమెంట్లో వక్ఫ్ సవరణ 2024 బిల్లును వ్యతిరేకిస్తూ నల్లగొండ ఈద్గా ప్రార్థన స్థలం దగ్గర నల్ల రిబ్బన్ ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం మాట్లాడుతూ ఈ సవరణ బిల్లు మతపరమైన హక్కులకు భంగం కలిగిస్తుందని వక్ఫ్ ఆస్తుల రక్షణకు విఘాతం కలిగిస్తుందని వక్ఫ్ స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు.వక్ఫ్ సవరణ బిల్లు -2024 ను ఆగస్టు 8 2024 రోజున పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని దీనిని వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష పార్టీలన్నీ తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో ఈ సవరణ బిల్లు జాయింట్ పార్లమెంటు కమిటీకి పంపిందని అన్నారు. మొత్తం 31 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రజల అభిప్రాయాలు సేకరించింది. ఐదు కోట్ల మంది బిల్లులోని సవరణలు వ్యతిరేకిస్తూ జాయింట్ పార్లమెంట్ కమిటీకి వినతులు సమర్పించారని గుర్తు చేశారు. ఈ కమిటీ 421 పేజీల నివేదికను 13 ఫిబ్రవరి 2025 న లోక్ సభ, రాజ్యసభలో ప్రవేశపెట్టింది. బిల్లుకు ప్రతిపాదించిన మొత్తం 44 సవరణలలో 14 సవరణలు స్వల్ప మార్పులు చేస్తూ జాయింట్



పార్లమెంట్ కమిటీ ఆమోదించింది. ప్రతిపక్ష ఎంపీలు ఈ సవరణలు వ్యతిరేకిస్తూ ఇచ్చిన అసమతులను రిపోర్ట్ నుంచి తొలగించారని ప్రతిపక్ష ఎంపీలు ఉభయ సభల్లో గట్టిగా నిలదీయడంతో అసమ్మతులను తిరిగి చేర్చారు. ప్రస్తుతం జరిగే పార్లమెంటు సమావేశాల్లో ఈ బిల్లుకు ఓటింగ్ కి రాబోతుందని అన్నారు. ఓటింగ్ లో ఈ బిల్లు నెగ్గితే రాష్ట్రపతి సంతకంతో ఇక చట్టంగా మారనుంది. స్వాతంత్రం తర్వాత 1954లో తొలిసారి వక్ఫ్ నియమ నిబంధనలు ఏర్పడ్డాయి. సంక్షేమ కార్యకలాపాల కోసం ఒక సంస్థకు ఇచ్చే బహుమతి లేదా దానం అని అర్థం. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టానికి సవరణలు చేస్తున్నది ఆస్తులను రక్షించడం కోసం కాదని, ఈ ఆస్తులను ప్రభుత్వం పూర్తిగా తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని కుట్ర అని విమర్శించారు ఒక బోర్డ్ పరిధిలో ఉన్న లక్షల ఎకరాలపై కార్పొరేట్ల కు, శ్రామికవేత్తలకు కట్టబెట్టడం కోసం కుట్ర లో భాగమని ఆరోపించారు.

ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పట్టణ కమిటీ సభ్యులు ఊట్కూరి మధుసూదన్ రెడ్డి ఎగ్బాల్ సాజిద్, మైనారిటీ నాయకులు అడ్వకేట్ నజీరుద్దీన్, కనగల్ మాజీ ఎంపీపీ కరీం పాషా, మాజీ కౌన్సిలర్ ఇంతియాజ్, ఖలీల్, ఎగ్బాల్ ,అజీజ్ ,సోయబ్, అఖిల్, షకీల్ తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం 24వ జాతీయ మహాసభలకు నల్గొండ జిల్లా సిపిఎం నాయకులు

**నల్లగొండ టౌన్, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు 24వ మహాసభలు మదురైలో ఏప్రిల్ 2వ తేదీ నుంచి 6 వ తేదీ వరకు జరుగనున్న సభలకు నల్గొండ జిల్లా నుండి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి బయలు దేరారు. ఈ సందర్భంగా నల్గొండ దొడ్డికొమురయ్య భవనం వద్దా మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా కేంద్రంలోని బిజెపి ఫాసిస్టు ప్రభుత్వం రైతులను కార్మికులను మహిళలను వంచిందని బడా బూజువ పెట్టుబడిదారులకు దేశ సంపద దోచిపెట్టిందని అన్నారు. దేశంలో శాంతి భద్రతల సమస్య తీవ్రంగా పెంచిందని కులం పేరా మతం పేరా ప్రాంతం పేరా ప్రజలను చీల్చే కుట్రలకు



పాల్పడిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలం చెందిందని రాష్ట్రంలో ఆర్థిక మద్యం ఏర్పడిందని ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ప్రభుత్వాలు కనీసం ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా ఆలోచించడం లేదని అన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలపరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించడానికిఈ మహాసభలు దిశా నిర్దేశం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతిమంగా ఈ దేశం కోసం నిలబడింది ఈ దేశం భవిష్యత్తు కమ్యూనిస్టుల చేతుల్లోనే ఉందని అన్నారు. ఈ మహాసభల్లో ప్రజలు స్థితిగతులు చర్చించి భవిష్యత్తు పోరాటాలను కర్తవ్యాలను నిర్దేశించుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

# ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్


**దేవరకొండ, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజున దేవరకొండ పట్టణ పరిధిలోని ఈద్గా మైదానం వద్ద ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలిపిన



దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:-పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు .ఆ అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

ముస్లిం మైనార్టీలు తన జీవితాన్ని సౌధాన్ని సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద నిర్మింప చేసుకునేందుకు



ఉపయోగపడే సాదరమే ఉపవాస వ్రతమని ఎమ్మెల్యే అన్నారు.

మత సామ్రాస్యతను పెంపొందించే పండుగ రంజాన్ అని, మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు అందరూ అద్భుతంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వడ్త్య దేవేందర్ నాయక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ రహత్ అలీ పిఎసిఎస్ చైర్మన్లు డాక్టర్ వేణుధర్ రెడ్డి,శ్రీశైలం యాదవ్, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరకొండ మాజీ ఎంపీపీ పల్లా నర్సింహా రెడ్డి పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనుస్, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమొద్దీన్, కార్యదర్శి ఇలియాజ్ పటేల్, ఉపాధ్యక్షులు ఖదీర్, యండి సబీర్, ఎలియజ్ బాబా, ఎస్ కె బురాణోద్దీన్,మాజీ ఎంపీపీలు జాని యాదవ్, ఏడ్పుల గోవింద్ యాదవ్,బిక్కు నాయక్,సీనియర్ నాయకులు తిప్పర్తి రూక్మా రెడ్డి, హన్మంతు వెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ యువజన నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య,మాజీ కౌన్సిలర్లు భూదేవి సైదులు, రైస్, తౌఫీక్,యూత్ కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు



# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్

## మునుగోడు రోడ్డు ప్రార్థన మందిరం ఈద్గాను సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మునుగోడు రోడ్డు ఈద్గాను సందర్శించి ప్రార్థన లో పాల్గొని జిల్లాలో ప్రార్థన మందిరాలు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొనేందుకు జిల్లా వ్యాప్తంగా పటిష్ఠ పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందనీ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. నెల రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసా దీక్షలు చేసి నేటితో ముగించుకోవడం జరుగుతుందని అన్నారు.రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఆయుర్ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం


**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):**
శ్రీ విశ్వ వసుఉగాది పర్వదినం సందర్భంగాస్థానికరెడ్డి వాడలోని భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలోయాదాద్రి జిల్లా బ్రాహ్మణ సేవా సమితిఆధ్వర్యంలోపంచాంగ శ్రవణం మరియు కవి సమ్మేళనం నిర్వహించబడిందిఈ కార్యక్రమానికిజిల్లా అధ్యక్షుడుఆకవరం రమేష్ అధ్యక్షత వహించగాముఖ్యఅతిథిగాపోచంపల్లి రమణారావు



పాల్గొన్నారు. దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మగారుపంచాంగ శ్రవణం చేసినారుఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దానం రామేశ్వరరావుపట్టణ మాజీ అధ్యక్షుడు పాలెం రామకృష్ణచందుపట్ల లక్ష్మీనారాయణ బాలేశ్వర్ వైజయంతితమ పాటలతో కవితలతో అలరించారు. చిన్నారి నందిని నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది నిలిచింది. ఈ కార్యక్రమంలోఆలయ నిర్వాహకుడుసహదేవ్న్ దామోదర్ గౌడ్, చందుపట్ల వెంకటేశ్వరరావురాజేశ్వరరావు పాదరాజు ఉమా శంకర్ రావుఇందుప్రియల మధు, సుబ్రహ్మణ్య శర్మ పాలెం రామకృష్ణ, సతీష్ ముత్యాలు మహిళలు మరియు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. పోచపల్లి రమణారావు గారు కవులను కళాకారులను శాలువాలతో సత్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిదానం రామేశ్వరరావువందన సమర్పలతో కార్యక్రమం ముగిసింది.

# మర్రిగూడ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులు..

**మర్రిగూడ, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):**
గత నెల రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసా దీక్షలు చేసి నేటితో ముగించుకొని ఈ రోజు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మర్రిగూడ మండల కేంద్రంలో గల ఈద్గా దగ్గర ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఆయుర్ఆరోగ్యాలతో ఉండాలని



ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులందరూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాసిన్, చాంద్ పాషా,సలీం, ఫరీద్, జమీల్, జలీల్, ఖదీర్, జబ్బర్, జఫ్ఫార్, జునేద్, మహ్మద్, వహీద్, జాహిద్, సాదిక్ తదితరుల పాల్గొన్నారు.

# మాదిగ కుల పెద్ద మేతరిగా బలరాములు

**మోత్కూరు: మార్చి 31 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో సోమవారం నాడు ఎస్సి కమ్యూనిటీ హాల్లో మాదిగ కుల పెద్ద మేతరిగా తొంట బలరాములు ఆ కుల పెద్ద మనుషుల సమక్షంలో ఎన్నుకున్నారు. అదే విధంగా సార కోళ్ల మేతరిగా బోద సోమనర్సయ్య,ను బొట్టు పెద్ద మనుషులుగా ఎర్రవెల్లి నర్సయ్య ఎర్రబెల్లి యాదయ్య లను ఎన్నికైనట్లు మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి యాదయ్య, కుల పెద్దలు బద్దుల చిట్టిబాబు తొంట యాదగిరి, తొంట భాస్కర్, ఎర్రెవెల్లి ముత్తయ్య, ఒక ప్రకటనలో తెలిపారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDIKA SURYA - TELUGU DAILY






## బిజెపి ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీలకు దరఖాస్తుల స్వీకరణ

**చౌటుప్పల్, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సందర్భంగా అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 450 రోజులు గడుస్తున్న ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను నెరవేర్చేనందున చౌటుప్పల్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కైరంకొండ అశోక్ ఆధ్వర్యంలో సోమవారం నేలపట్ల, రెడ్డిబావి గ్రామాలలో ప్రజలనుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ దరఖాస్తులను మండల రెవెన్యూ అధికారులకు, ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ కు అందించడం జరుగుతుందని బిజెపి నాయకులు తెలిపారు. పథకాలు అమలు చేసే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్, దూడల బిక్షం, చినుకని మల్లేష్ యాదవ్, బాతరాజు సాయిలు, సత్యం, రాదారపు సత్తయ్య, కట్ట కృష్ణ, దిండు భాస్కర్, పబ్బు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థులకు సన్మానం

**చౌటుప్పల్, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన 9 మంది సాధారణ కుటుంబాలకు చెందిన విద్యార్థులు వైద్య విద్యలో సీట్లు సాధించి విద్యను అభ్యసిస్తుండడంతో విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు



చేసిన కార్యక్రమంలో వైద్య విద్యార్థులను అభినందిస్తూ శాలువాలు కప్పి సన్మానించారు. కాలనీ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి ముత్యాల హనుమంతరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మండలోజు సుభాష్ చంద్రచారి, కోశాధికారి వనం రాజు, మాజీ అధ్యక్షుడు అయ్యాడపు ప్రతాపరెడ్డి, కాలనీ ప్రముఖులు వీసం నర్సిరెడ్డి, బొడ్డు సంజీవరెడ్డి, దేవరకొండ భూపాల్ చారి, ముటుకులోజు ప్రభాకరాచారి, దాసోజు సంపూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

## అంకిరెడ్డిగూడెం శివాలయం చైర్మన్‌గా బత్తుల జంగయ్య గౌడ్

**చౌటుప్పల్, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామంలోని శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవాలయం సభ్యులు సోమవారం సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బత్తుల జంగయ్య గౌడ్, ఉపాధ్యక్షులుగా పర్నె రామచంద్రారెడ్డి, ఒర్సు రాజు, ప్రధాన కార్యదర్శిగా మోడపు కృష్ణ గౌడ్, సహాయ కార్యదర్శిగా ముద్దం పెద్ద ముత్యాలు గౌడ్,



కోశాధికారిగా కాకులారం జైపాల్ రెడ్డి, సభ్యులుగా గంగిరెడ్డి జనార్దన్ రెడ్డి, బెడద జంగయ్య కురుమ, మొడెపు మహేష్ గౌడ్, పందుల మణి గౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొడుకు కనబడటం లేదని తల్లి ఫిర్యాదు

**చౌటుప్పల్, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డు చెందిన సూరపల్లి రఘుపతి – గౌరమ్మ దంపతుల పెద్ద కుమారుడు సూరపల్లి విఘ్నేశ్వర్ కనబడుటలేదని తన తల్లి సూరపల్లి గౌరమ్మ సోమవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ...సూర్లపల్లి విగ్నేష్ తల్లి గౌరమ్మ తన ఇంట్లో పనిచేస్తుండగా తన కుమారుడు విగ్నేష్ కనిపించక పోవడంతో వెంటనే ఆమె తన బంధువులను, కాలనీ వాసులను విగ్నేశ్వర గురించి ఆరా తీసింది. విగ్నేశ్వర గురించి ఎలాంటి సమాచారం రాకపోవడంతో సోమవారం సాయంత్రం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఆ ఫిర్యాదులో విగ్నేశ్వర కు గత



తొమ్మిది నెలల క్రితం డాక్టర్ చూపించగా ఇతనికి మతిస్థిమితం ఉందని వైద్యులు తెలిపారు. దీంతో మందులు వాడుతున్నామని తెలిపారు. ఇటీవల అతను సరిగా మందులు వాడక పోవడంతో మతిస్థిమితం తప్పి సోమవారం సాయంత్రం ఇంటి నుండి ఎక్కడికో వెళ్ళి పోయినట్లు ఆమె పోలీసులకు ఫిర్యాదులో తెలిపింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.





## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

### ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన నేతలు

**చౌటుప్పల్, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ ఈద్-ఫితర్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి, మాజీ వార్డు సభ్యులు, బేడ బుడిగ జంగాల సంఘం మునుగోడు అధ్యక్షుడు పస్తం గంగా రాములు, సుర్వి నరసింహ, బాబా షరీఫ్, మహమ్మద్ చాంద్ పాషా తదితర నాయకులు పాల్గొన్నారు.



## గ్రూప్-1 సాధించిన ధరవత్ సభిత నాయక్‌కు అభినందనలు తెలిపిన జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్

**తుర్కపల్లి, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** ఇటీవల గ్రూప్ 1 సాధించిన ధరావత్ సబితకు లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం లోని రామోజీ నాయక్ తండకు చెందిన టీచర్ రమేష్ నాయక్ రెండవ కోడలు, ధరావత్ సబితకు గ్రూప్ 1లో 303



ర్యాంకు సాధించడం జరిగింది, చక్రిపురం మధుర నగర్‌కు చెందిన హరినాయక్, శాంతాల మూడో కూతురు ధరావత్ సబిత భర్త బాణోత్ సంతోష్ కుమార్, తన తండ్రి కి 7 గురు కూతుళ్లు, ఒక్క కొడుకు, తన పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు కోసం చదువునే ఒక ఆయుధంగా ఇచ్చినటువంటి తల్లిదండ్రులకు, సహకరించిన అత్తమామలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు, పేదరికంలో పుట్టిన సబిత ఇంత విజయం సాధించడానికి గల కారణం, పట్టుదల, కృషి ఒక ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకున్నది కాబట్టి, ఈరోజు ఈ స్థాయిలో ర్యాంకు సాధించడం జరిగిందన్నారు. సమాజంలోని ఆడబిడ్డలు సబిత ను ఆదర్శంగా తీసుకొని ప్రతి తండాలో,ప్రతి గ్రామాల్లో ఒక ఐఏఎస్ మరియు ఐపీఎస్‌గా విజయాలు సాధించాలని ఆయన తెలియజేశారు.

దానికి సాబీతను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చదువుకునే బలమైన కోరిక ఉంటే పేదరికం అడ్డురాదు, పేదోడి తాల రాత మార్చేది కేవలం విద్య ఒక్కటే, విద్య ఒకటే నిన్ను సమాజంలో గౌరవం ఇస్తుంది, అత్యున్నత స్థానాన్ని చేర్చుతుంది అని కొనియాడారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం పోరాడుతుంది

### - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ

**తుర్కపల్లి, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలసిపిఐ కౌన్సిల్ సమావేశం భూమయ్య అధ్యక్షతన మండల కేంద్రంలో సోమవారం నిర్వహించారు.

ఈ సమావేశమునకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళెం కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో భాగంగా గ్రామ శాఖ మహాసభలు మండల మహాసభలు రాష్ట్ర జాతీయ మహాసభలు జరగబోతున్నటువంటి సందర్భంగా గ్రామ శాఖ మహాసభలు నిర్వహించాలని మన పార్టీ స్వతంత్ర ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని ప్రజా సమస్యల




పైన రా జిలేని పోరాటాల నిర్వహిస్తూ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని సంజీవంగా ప్రజల్లో ఉంటున్నటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అధికారం ఉన్నా లేకపోయినా కార్మిక కర్షక విద్యార్థి ఉద్యోగ నిరుద్యోగ సమస్యల పైన అనేక పోరాటాలు నిర్వహించినటువంటి చరిత్ర భారత కమ్యూనిస్టుపార్టీకి ఉందని ఇందులో ప్రజలు భాగస్వాములై భారత కమ్యూనిస్టుపార్టీని ఆదరించాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మండలంలో రైతులందరికీ రుణమాఫీ చేయాలని అర్హులైన పేదలకు ఇందిరామ ఇండ్లు రేషన్ కార్డులు మహాలక్ష్మి పథకం ఇవ్వాలని పాడి రైతులకు పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించాలని కౌన్సిల్ సమావేశం తీర్మానం చేసినది ఈసమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి సిలువేరు దుర్గయ్య గుంటుపల్లి సత్తయ్య వల్లపు భగవంత్ దాసరి బాలయ్య గుగులోత్ పకీర నాయక్ సక్రు నాయక్ ఆకుల బాలకృష్ణ కసర బోయిన బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రంజాన్ వేడుకలు

**తుర్కపల్లి, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని తుర్కపల్లి మండల కేంద్రంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, బురాన్, జహంగీర్ ,యూసుఫ్, యాకూబ్, ఖదీర్ ,ఖలీల్, నజీర్ ,సలీం, చాంద్ పాషా, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ట్రెజరర్‌గా ఎన్నికైన పాపయను సన్మానించిన గ్రామస్తులు

**తుర్కపల్లి, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెద్దాకుల పాపయ్య హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ట్రెజరర్ గా ఎన్నికైన సందర్భంగా సోమవారం గ్రామస్తులు ఆయనను ఘనంగా పూలమాలలతో సన్మానించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి ,జర్నలిస్ట్ పుట్ట ఆంజనేయులు, ఆకుల మహేష్, తిప్పారం నాగేష్, కూరెళ్ల నరేష్ ,బోయిని కుమార్ ,నాగపూర్ యాదగిరి పాల్గొన్నారు

## అయోధ్య అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానం

### హాజరు కానున్న స్వచ్ఛంద సేవకులు సురేందర్, ఉపాధ్యాయులు సిల్మా

**హైదరాబాద్, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** ఏప్రిల్ ఒకటి నుండి ఐదు వరకు అయోధ్య, సాగర్ కళాభవన్ లో జరుగుతున్న అంతర్జాతీయ సదస్సుకు స్వాగతం పలుకుతూ సేవ్ ఎర్త్ ఫౌండేషన్ కు ఆహ్వానం అందింది. ఈ మేరకు సంస్థ చైర్మన్ డాక్టర్ టి సురేందర్, డైరెక్టర్ అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ లకావత్ సిల్మా నాయక్ హాజరుకానున్నారు. ఈ సదస్సులో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జల సంరక్షణ, వన సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, సహజ వనరుల సంరక్షణ వంటి అంశాలపై తాము చేస్తున్న కృషిని వివరించనున్నారు. అదేవిధంగా అంతర్జాతీయ స్థాయిలో కార్బన్




ట్రేడింగ్,బయోడైవర్సిటీ అంశాలపై సదస్సులో చర్చించనున్నారు. అదేవిధంగా దేశీయ సేవకులకు కళా రంగాలకు




సంబంధించిన వారికి వివిధ కేటగిరీల లో అంతర్జాతీయ పురస్కారాలు అవార్డులు అందజేయనున్నారు. అందులో భాగంగా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులు స్వదేశీ భూషణ్ అవార్డ్స్ ను(స్వచ్ఛంద సేవా విభాగంలో సురేందర్, స్వచ్ఛంద సేవ మరియు ఉత్తమ ఉపాధ్యాయ విభాగంలో సిల్మా) అందుకోనున్నారు.

ఈ సందర్భంగా వారి వాలంటీర్స్, మిత్రులు, శ్రేయోభిలాషులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సహోద్యోగులు వారికి శుభాభినందనలు, శుభాకాంక్షలు హ్యాపీ జర్నీ, ఆల్ ది బెస్ట్ తెలియజేస్తున్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వ్యక్తి మృతి

**తుర్కపల్లి, మార్చి 31 (వార్తా వేదిక సూర్య):** గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో సోమవారం ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన



వివరాల... ప్రకారం తూటి రామయ్య గ్రామంలోని ప్రధాన రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు తూటి జహంగీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తక్యుద్దీన్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.